# నేటి పత్రిక ప్రజా వార్త

తెలుగు వారపత్రిక

# NETI PATRIKA PRAJA VARTHA

Telugu Weekly

సంపుటి: 01 | సంచిక : 04 | తేదీ : 1-7 జూన్ 2021 | విజయవాడ | సంపాదకులు : కొండూరి శ్రీనివాసరావు | పేజీలు : 4 | వెల : రూ. 5.00

VOLUME: 01 | ISSUE: 04 | DATE :1 -7 June 2021 | VIJAYAWADA | EDITOR:KONDURI SRINIVASARAO | PAGES: 4 | PRICE : RS. 5.00


## ఆనందయ్య మందుకు గ్రీన్ సిగ్నల్

అమరావతి, నేటి పత్రిక ప్రజా వార్త :: నెల్లూరు జిల్లా కృష్ణపట్నానికి చెందిన ఆనందయ్య ఆయుర్వేద మందుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జాతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ ( సీసీఆర్ఏఎస్) కమిటీ నివేదిక ప్రకారం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కంట్లో వేస్తున్న మందుకు తప్ప ఆనందయ్య ఇస్తున్న మిగతా మందులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కంట్లో వేసే డ్రాప్స్‌కు సంబంధించి పూర్తి నివేదిక రావాల్సి ఉందని ప్రభుత్వం తెలిపింది. అవి రావడానికి 2- 3 వారాలు సమయం పడుతుందని వివరించింది. కె అనే మందును కమిటీ ముందు ప్రదర్శించనందున సీసీఆర్ఏఎస్ దీనికి నిరాకరించింది. ఆనందయ్య మందు వాడితే కరోనా తగ్గుతుందనడానికి నిర్ధారణలు లేవని నివేదికలు తేల్చాయి. ఈ మందు వాడినంత మాత్రాన మిగతా మందులు వాడకుండా ఉండొద్దని ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలో ఆనందయ్య ఇచ్చే పి,ఎల్,ఎఫ్ మందులు వాడొచ్చని స్పష్టం చేసింది. ఆనందయ్య ఔషధం కోసం పంపిణీ కేంద్రం వద్దకు కొవిడ్ రోగులు వెళ్లొద్దని.. వారి బంధువులే వెళ్లాలని సూచించింది. మందు పంపిణీ వద్ద కొవిడ్ నిబంధనలు పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆనందయ్య ఆయుర్వేద మందుకు హైకోర్టు కూడా పచ్చజెండా ఊపింది. ఆనందయ్య సహా మరో ఇద్దరు వేసిన పిటిషన్‌పై ఈరోజు ఉదయం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ఔషధంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తెలపాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని కోర్టు కోరింది. ఈ విషయంపై ఈరోజు ప్రభుత్వం సమీక్ష జరుపుతుందని న్యాయవాది వివరించారు. చట్ట ప్రకారం ఆనందయ్య మందు పంపిణీకి ప్రభుత్వం అనుమతి అవసరం లేదని ఆనందయ్య తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేసింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత మరో దఫా విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆనందయ్య మందు పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కంటిలో వేసే డ్రాప్స్‌పై గురువారంలోపు నివేదిక సమర్పించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## ఏపీలో కర్ఫ్యూ పొడిగింపు

అమరావతి, నేటి పత్రిక ప్రజా వార్త :: కరోనా పరిస్థితుల దృష్ట్యా ఏపీ ప్రభుత్వం కర్ఫ్యూను పొడిగించింది. ఇప్పటికే విధించిన కర్ఫ్యూ గడువు నేటితో ముగియనున్న నేపథ్యంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ సహా పలువురు ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జూన్ 10 వరకు కర్ఫ్యూను పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉన్న సడలింపు సమయం యథావిధిగా కొనసాగనుంది.కొవిడ్ విజృంభణ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5న పగటి కర్ఫ్యూని అమల్లోకి తీసుకొచ్చింది. 18వ తేదీ వరకూ నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపింది. ఆ తర్వాత కూడా కరోనా కేసుల్లో తగ్గుదల నమోదు కాకపోవడంతో ఈ నెలాఖరుకు వరకూ పొడిగించిన విషయం తెలిసిందే.

## 14 వైద్యకళాశాలల పనులకు సీఎం శంకుస్థాపన



అమరావతి, నేటి పత్రిక ప్రజా వార్త :: పేదవాడికి వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 14 వైద్యకళాశాలల నిర్మాణ పనులకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జగన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వైద్య కళాశాలల కోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నట్లు తెలిపారు. వీటికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పేదరికం కారణంగా వైద్యం అందని వారున్నారని.. ప్రతి పేదవాడికీ కార్పొరేట్ వైద్యం అందాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 16 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. ఇప్పటికే పులివెందుల, పాడేరు కళాశాలల పనులు ప్రారంభమయ్యాయి.

2023 డిసెంబర్ నాటికి అందుబాటులోకి..

రాష్ట్రంలో కొత్తగా 176 పీహెచ్‌సీలకు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు. మండలానికి కనీసం రెండు పీహెచ్‌సీలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గిరిజనులకు రూ.246 కోట్లతో ఐదు గిరిజన ఆస్పత్రులు నిర్మిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి 2,436 వైద్య చికిత్సలు తీసుకొచ్చామని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,111 విలేజ్, 560 అర్బన్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జగన్ తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజవర్గం పరిధిలో టీచింగ్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్తగా నిర్మించనున్న ఆస్పత్రులు 2023 డిసెంబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

రాష్ట్రంలో మరో 90 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు..

మూడేళ్లలో పూర్తి అయ్యేలా హెల్త్ హబ్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ఆస్పత్రుల ఏర్పాటుకు ముందుకొచ్చిన వారికి ఉచితంగా భూమి ఇస్తామన్నారు. ఒక్కొక్కరికి ఐదు ఎకరాల స్థలం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రూ.100 కోట్ల పెట్టుబడికి ముందుకొస్తే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో మరో 90 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఆయన వివరించారు. రాబోయే అవసరాలను గుర్తించి ప్రతి ఒక్కరికి వైద్యమందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వైద్య కళాశాలలు కొత్తగా ఎక్కడంటే.. విజయనగరం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, పాలకొల్లు, అమలాపురం, ఏలూరు, మచిలీపట్నం, బాపట్ల, మార్కాపురం, పిడుగురాళ్ల, మదనపల్లె, పెనుకొండ, ఆదోని, నంద్యాలలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి.

# వైద్య సేవల్లో దేశంలోనే అగ్రగామిగా కానున్న ఆంధ్రప్రదేశ్: మంత్రి పేర్ని నాని













మచిలీపట్నం, నేటి పత్రిక ప్రజా వార్త :

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్యం విద్యపై దృష్టికేంద్రీకరించడం వల్ల భారత్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలవబోతోందని రాష్ట్ర రవాణా, సమాచారశాఖమంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు.

మచిలీపట్నంలో 550 కోట్లతో 75 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయలతో స్ధానిక వ్యవసాయ పరిశోధనాస్దానంలో నిర్మించబోవు మెడికల్ కాలేజికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్‌గా శంఖుస్దాపన గావించారు. రాష్ట్ర మంత్రులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, పలువురు శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, నగర మేయర్ , డిప్యూటి మేయర్స్, కార్పొరేటర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి పేర్ని ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇప్పటిదాకా విజయవాడ నగరం ఆధునిక వైద్యానికి కేంద్రంగా ఉందని, కృష్ణాజిల్లాలో మారుమూల ప్రాంతాలలో ఏచిన్న ప్రమాదం జరిగిన, హర్డ్‌ఎటాక్ గాని, బ్రయిన్ స్ట్రోక్ వంటి వాటికి గురైన వ్యక్తులు గంటలోగా విజయవాడ వెళ్లితే ప్రాణాలు నిలబడే సంఘటనలు , మార్గమద్యంలో ప్రాణాలు పోయిన సంఘటనలు కోకొల్లలు, మచిలీపట్నంలో మెడికల్ కాలేజి ఏర్పాటు వల్ల తూర్పు కృష్ణాలో దివిసీమ, బంటుమిల్లి, కృత్తివెన్ను, కైకలూరు, కలిదిండి వంటి మారుమూల ప్రాంత వాసులకు అత్యవసర ఆధునిక వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. మచిలీపట్నం మాత్రమే కాకుండా వేలకోట్ల రూపాయలతో ఒకేరోజు 14 మెడికల్ కాలేజిలకు సిఎం శంఖుస్దాపన చేయడం దేశచరిత్రలో ఇదే ప్రధమం గడచిన 70 ఏళ్లలో 11 మెడికల్ కాలేజిలు ఏర్పాటు చేసుకుంటె,? ఒక్క నిర్ణయంతో 16 మెడికల్ కాలేజిలు రావడం, దేశ చరిత్రలో సూవర్ణాధ్యాయం, మిగతా రాష్ట్రలన్ని జగన్ వైపు చూసేరోజు, చిన్న వయస్సులో గొప్ప నిర్ణయాలు తీసుకోవడం, విద్య వైద్యం మీద వేలాది కోట్ల రూ.లు ఖర్చుచేయడం రాష్ట్రం గర్వపడే అంశం అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌గారి చేతుల మీదుగా

14 మెడికల్ కాలేజిల శంఖుస్దాపన జరిగిం దని, ఇందులో కృష్ణాజిల్లా మచిలీపట్నం మెడికల్ కాలేజి ఉండడం సంతోషదాయకం అన్నారు. మచిలీపట్నం జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికి ఇప్పటిదాకా మెడికల్ కాలేజి లేకపోవడం వెలితిగా వుందని, ఈరోజు ఆకల సాకారం అవుతూ 550 కోట్లతో మెడికల్ కాలేజి రావడం, ఈ కారోనా సమయంలో ఎంత మంది జనాభాకు ఎన్ని ఆస్పత్రులు ఎంత మంది వైద్యులు వున్నారు. అనే దానిపై దేశమంతా చర్చజరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో 1000 మందికి ఒక వైద్యుడు వుండాలనే, అంశం గణనీయంగా పెరిగి ఎలాంటి వైద్యవిపత్తులైన ఎదుర్కొనేందుకు రాష్ట్రం ముందు ఉంటుదన్నారు.

మచిలీపట్నానికి నేడు ఎంతో శుభ దినమని, జిల్లా ముఖ్య కేంద్రంగా మచిలీపట్నం ఎంపికై వందేళ్లు దాటినప్పటికీ ఈ ప్రాంతంలో వైద్య కళాశాల ఆవశ్యకతను గత పాలకులు విస్మరించడం ఎంతో శోచనీయమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మచిలీపట్నానికి మెడికల్ కళాశాల ఎంతో అవసరమని గుర్తించి సముచిత నిర్ణయం తీసుకొన్నారని, తొలి మూడు వైద్య కళాశాల ప్రాధాన్యత క్రమంలోనే మచిలీపట్నంకు ప్రధాన స్ధానం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు ఎం పి తెలిపారు. ఈ వైద్య కళాశాల స్థాపనతో దివిసీమ, పెడన, గుడివాడ, పామర్రు నియోజకవర్గ ప్రజలలో ఎవరైనా దురదృష్టవశాత్తు అనారోగ్యం పాలైతే , మచిలీపట్నం మెడికల్ కళాశాలలోని 500 పడకల ఆసుపత్రి సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ వైద్య కళాశాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో 550 కోట్ల రూపాయలతో నిర్మాణం జరుపుకోనున్నట్లు ఎం పి బాలశౌరి తెలిపారు. కేంద్రం 300 కోట్ల రూపాయల నిధులలో 50 కోట్ల రూపాయలు ఇప్పటికే విడుదల అయ్యాయని, మిగిలిన నిధులు త్వరితిగతిన మంజూరు అయ్యేలా కృషి చేస్తానని చెబుతూ, వచ్చే ఏడాది వైద్య కళాశాల తరగతులు జరిగేలా చర్యలు తీసుకోని రెండేళ్ల వ్యవధిలో వైద్య కళాశాల పూర్తి చేస్తామని పార్లమెంట్ సభ్యులు బాలశౌరి చెప్పారు.

మచిలీపట్నం మెడికల్ కాలేజి వర్చువల్ విధానం శంకుస్దాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పేర్ని వెంకట్రామయ్య (నాని), కొడాలి శ్రీ వెకటేశ్వరరావు, వెల్లంపల్లి శ్రీనివాస్, బందరు ఎంపి వి. భాలసౌరి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లాది విష్ణు, జిల్లా కలెక్టర్ ఎఎండి ఇంతియాజ్ , ఎస్పీ యం . రవీంద్రనాథ్ బాబు, శాసన మండలి సభ్యులు కల్పలత, కరీమున్నీసా, శాసన సభ్యులు జోగి రమేష్, కె. పార్ధసారధి, సింహాద్రి రమేష్, కైలే అనిల్ కుమార్ , యం, జగన్మోహన్‌రావు, దూలం నాగేశ్వరరావు, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, కొక్కిలిగడ్డ రక్షణ నిధి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్ , డిసిఎంఎస్ ఛైర్మన్ పుప్పాల రాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ రెవిన్యూ కె. మాధవీలత, జెసి వెల్ఫేర్ మోహన్‌కుమార్ , నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటి మేయర్లు, పలువురు కార్పొరేటర్లు, స్ధానిక ప్రజా ప్రతినిధులు, బందరు ఆర్ డివో ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

Neti Patrika Praja vartha

# సంపాదకీయం

EDITORIAL

## మెగాస్టార్ ఎంత సేవ చేసినా మీడియా తీరు ఇంతేనా?

కరోనా విపత్కర పరిస్థితుల్లో మెగాస్టార్ చిరంజీవి నేతృత్వంలోని 'కరోనా క్రైసిస్ చారిటీ' (సీసీసీ) ఎంత సేవ చేస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. కోవిడ్19 మొదటి వేవ్ లో వేలాది సినీ కార్మికులకు నిత్యావసరాల్ని అందించారు. సెకండ్ వేవ్ సమయానికి వ్యాక్సినేషన్ కూడా ఏర్పాటు చేశారు. ఈసారి మరింతగా సేవల్ని విస్తరించారు. ఆక్సిజన్ అందక మరణించేవారిని చూసి చలించిన చిరు తన కుమారుడు హీరో రామ్ చరణ్ తో కలిసి తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలకు ఆక్సిజన్ అందేలా ఆక్సిజన్ బ్యాంకుల్నే ఏర్పాటు చేశారు. అంతేకాదు ఆయన విరివిగా విరాళాలిచ్చి కష్టంలో ఉన్న ఆర్టిస్టుల్ని ఆదుకున్నారు. అభిమానుల్లో కరోనా సోకిన వారు.. కష్టంలోని ప్రజలు తమకు ఆస్పత్రి సేవలు కావాలంటే సంబంధిత ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ కరోనా కష్టకాలంలో దేవుడే అయ్యారు.కానీ ఆయనను తెలుగు మీడియా ఎంత లైట్ తీస్కుందో చూస్తే విస్మయం కలగకుండా ఉండదు. మెగాస్టార్ బ్లడ్ బ్యాంక్ సేవల్ని ఐ బ్యాంక్ సేవల్ని కూడా ఇంతకుముందు తక్కువ చేసిన ఒక సెక్షన్ మీడియా ఇప్పుడు కరోనా క్రైసిస్ సమయంలోనూ తమ వాస్తవిక బుద్ధిని చూపించిందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఒక సెక్షన్ దుర్మార్గంగా కూడా అభిమానులు అభివర్ణించారు. చిరంజీవి సేవల్ని ఎక్కడో మారుమూల సింగిల్ కాలమ్ ఆర్టికల్ గా ప్రచురించడం తీరని అన్యాయం అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఎలక్ట్రానిక్ మీడియా సైతం అదే తీరుగా వ్యవహరించడం దారుణం అన్న విమర్శలున్నాయి.మెగాస్టార్ పై తొలి నుంచి ఒక సెక్షన్ మీడియా ఇలానే చేస్తోందనేది అందరికీ తెలిసిన వాస్తవం. అది రాజకీయాలతోనూ ముడిపడిన అంశంగా ప్రతి ఒక్కరూ చూస్తారు. అయితే ఇంత జరిగినా మెగాస్టార్ ఏనాడూ ఆయన దానగుణాన్ని దయా గుణాన్ని సేవాగుణాన్ని విడిచిపెట్టలేదు. ప్రజలకు కష్టం వచ్చిందంటే ఆదుకుంటూ నిజమైన ఆపదలో నేనున్నాను! అని అభయమిచ్చిన తీరుకు ఇప్పుడు ప్రజల్లో గొప్ప గుర్తింపు దక్కుతోంది. మీడియా కావాలని తొక్కేయాలని ప్రయత్నించినా ఏదీ ఆపలేదు. తనవల్ల లబ్ధి పొందుతున్న వందలాది మంది కరోనా బాధితులు ఇప్పుడు చిరు గురించి చెప్పుకుంటున్నారు.ఇక ఇంత చేస్తున్నా మీడియా తన విషయంలో ఎందుకిలా చేస్తోంది? అంటూ మెగాస్టార్ చిరంజీవి ఓ ప్రముఖ మీడియా అధినేతతో ఫోన్ కాల్ లో మాట్లాడుతూ వాపోయిన తీరు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రభ పత్రికాధినేత ముత్తా గోపాలకృష్ణ ను చిరు చాలా కాలం తర్వాత ఫోన్ కాల్ లో పరామర్శించారు. ఆయన క్షేమసమాచారాన్ని ఎంతో వినమ్రంగా అడిగి తెలుసుకున్నారు. మీరు తెలుగు ప్రజలకు ఉన్న అరుదైన ఆస్తి అంటూ ఎంతో ఒదిగి మాట్లాడిన తీరు అతడి స్వభావాన్ని తెలుగు ప్రజలకు అర్థమయ్యేలా చూపించింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని కోట్ల మంది అభిమానుల ఆవేదనను గమనించి దానికి అక్షర రూపమిచ్చాను .. ఇది పూర్వజన్మ సుకృతం.. అంటూ పత్రికాధినేత గోపాలకృష్ణ అనడం ఈ వాయిస్ లో వినిపించింది.ఈ సందర్భంగా చిరు తన ఆవేదనను దాచుకోలేదు. – కానీ మనకున్న కర్మ ఏంటంటే మీడియా బయాస్ తో పని చేస్తోంది. హృదయం గాయపడేలా రాయడం సరికాదండీ.. ఉన్నది రాస్తే తప్పేం ఉంటుంది? ప్రభుత్వానికి భారం తగ్గుతుంది ఇలా ప్రజలు కూడా సాయం చేస్తే అని రాస్తే తప్పేం ఉంది? భయం వీళ్లకు...! అంటూ చిరు కాస్త ఆవేదనగానే మాట్లాడారు.మీరు ఇచ్చే ప్రోత్సాహం కావాలి. ఇలాంటి సమయంలో మీలాంటి వారి ప్రోత్సాహం ముఖ్యం.. ఖర్చు చేసే ప్రతి నయా పైసా నా కష్టార్జితమే. ఎవరినీ అడగలేదు. నన్ను ఆనందింపజేయాలని కాదు.. ప్రజలకు తెలియజేయాలని .. ఇదీరా ఇతను అని చెబితే తప్పేమీ కాదు కదా! అని చిరు అన్నారు.ఫ్యాన్స్ పడుతోన్న ఆవేదనను అర్థం చేసుకుని ఈ ఆర్టికల్ రాసినట్లు ఆయన చిరంజీవికి తెలిపారు. మీడియా రాజకీయాల గురించి నాయకుల ఆలోచనా విధానంపైనా ముత్తా తప్పుబట్టారు.మీరు చాలా చక్కగా రాశారు. నాకు గతంలో ఎన్నో ప్రశంసలు వచ్చినా.. కరెక్ట్ సమయంలో ఇది రావడం సంతోషంగా ఉంది. మీరు గొప్పలు చెప్పకుండా ఉన్నది ఉన్నట్లు రాశారు–అంటూ ముత్తాతో చిరు అన్నారు. దీనికి ఆయన స్పందిస్తూ..–మీరు చేస్తున్న ఆక్సిజన్ బ్యాంకుల గురించి మంత్రులు స్పందించి ఉంటే బాగుండేది– అని అన్నారు. ఇదే సంభాషణలో తమరి ఆరోగ్యం ఎలా ఉందండీ ఈ పాండమిక్ లో..! కాకినాడలో ఉంటున్నారా హైదరాబాద్ లోనా? అని కూడా ముత్తా గోపాలకృష్ణను చిరు ప్రశ్నించారు. నిజానికి రాజోలు లాంటి చిన్న సిటీలో స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఒక ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభిస్తేనే ఒక మాజీ ఎంపీ నేరుగా మీడియాలో మాట్లాడుతూ ప్రశంసలు కురిపించారు. సుకుమార్ ని దేవుడు అన్నారు. అలాంటిది మెగాస్టార్ చిరంజీవి ఇరు తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లోనూ ఆక్సిజన్ ప్లాంట్ లు నెలకొల్పి విదేశాల నుంచి ఆక్సిజన్ సిలిండర్లు కాన్ సన్ ట్రేటర్లు తెప్పించి సొంత ఖర్చుతో ఇంత సేవ చేస్తుంటే కనీసం మాట మాత్రంగా అయినా కానీ ఎవరూ స్పందంచలేదు. ఒక మాట మాట్లాడితే అది చిరు బ్రాండ్ ఇమేజ్ ని పెంచినది అవుతుందని అంతా ఖంగు తిన్నారు. కంగారు పడ్డారని తాజా సన్నివేశం చెబుతోంది. ఇదే ఆవేదనను చిరు పత్రికాధినేతతో వెలిబుచ్చారు. చిరుపై మీడియా వైఖరిపై ఇంతకుముందే %--%తుపాకి– తన కథనంలో అభివర్ణించింది. ఆయన ఇంత సేవ చేస్తున్నా మీడియా కావాలనే ఇలా చేస్తోందని ఫ్యాన్స్ ఆవేదన చెందిన విషయాన్ని ప్రస్థావించింది. ఇప్పుడు అదే తీరుగా ప్రముఖ పత్రికలో కథనం వెలువడింది. మెగాస్టార్ చిరంజీవి ఆ పత్రికాధినేతకే ఫోన్ చేసి ఆయన అదే తీరుగా తన ఆవేదనను వ్యక్తం చేయడం బయటపడింది.ఇక మెగాస్టార్ ఎప్పుడూ మడమ తిప్పరు. ఎందరు ఎన్ని రాజకీయాలు చేసినా కుట్రలు చేసినా వాటికి భయపడరు. తనలోని సేవాగుణాన్ని దాచేయరు. ఎప్పుడూ బయటపెడుతూనే ఉంటారు. సాయానికి ముందుకొస్తూనే ఉంటారు. ఒకరి పొగడ్తలతోనూ ఆయనకు పనిలేదని పదే పదే నిరూపిస్తూనే ఉన్నారు. ఇక పెద్దలతో మాట్లాడినా చిన్నలు సాటి మనిషితో మాట్లాడినా చాలా డౌన్ టు ఎర్త్ ఉంటారు. దగ్గరగా కలిసినప్పుడు నేటితరం యువ జర్నలిస్టులే కాదు సామాన్యులతో కూడా అందరితో అదే వైఖరితో ఆకట్టుకుంటారు. కుశల ప్రశ్నలు అడుగుతారు.చాలా సంవత్సరాలైందండీ మీతో మాట్లాడి ఇలా.. ప్లీజ్ ప్లీజ్ ప్లీజ్.. అంటూ ముత్తా గోపాలకృష్ణ గారితో చిరంజీవి ఎంతో వినమ్రంగా మాట్లాడిన తీరు ఈ వాయిస్ లో బయటపడింది. ఆయన అంత పెద్ద స్టార్ ఎందుకయ్యారో ఇప్పటికి అయినా అర్థం చేసుకోవాలి.

## స్పందన అర్జీలు పరిష్కారంపై దృష్టి పెట్టండి - జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, నేటి పత్రిక ప్రజా వార్త :
జిల్లా కలెక్టర్ ఎఎండి ఇంతియాజ్ సోమవారం కలెక్టరేట్ నుండి జాయింటు కలెక్టర్లు, ఆర్ డివోలు, తహసిల్దార్లు, ఎంపిడివోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి స్పందన గ్రీవెన్స్‌పై సమీక్షించారు. పెండింగ్ క్లియర్ చేయాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలని అన్నారు.
ఎంపిడివోల లాగిన్స్‌లో కొత్త పింఛన్లు మంజూరుకు సంబంధించి కైకలూరు, పెనమలూరు మండలాలో ఎక్కువ పెండెన్సి వుంది. వెంటనే క్లియర్ చేయించాలని అన్నారు. ఇళ్ల స్థల మంజూరుకు సంబంధించి తాసిల్దార్స్ లా గిన్‌లో ఎవైన ఉంటే పరిష్కరించాలన్నారు.
టెలికాన్ఫరెన్సులో జాయింటు కలెక్టర్లు డా. కె. మాధవీలత, ఎల్. శివశంకర్ , కె. మోహన్‌కుమార్ , ఆర్ డివోలు, తాసిల్దార్లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## జూన్ 5న గ్రామ, గ్రామాన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దగ్ధం చేయండి.

విజయవాడ, నేటి పత్రిక ప్రజా వార్త ::న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ఆర్డినెన్స్ లు తెచ్చింది. 2021 జూన్ 5 నాటికి సంవత్సరం గడుస్తున్నది. అప్పటి నుండి రైతాంగం దేశవ్యాప్తంగా ఆందోళన లు చేస్తున్నా మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవ హరిస్తూనే ఉన్నది. ఇప్పటివరకు ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న ఆందోళనల లో సుమారుగా 500 మంది రైతులు చనిపోయారు. కేంద్ర ప్రభుత్వ అప్రజా స్వామిక, నిరంకుశ వైఖరికి నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు జూన్ 5న నల్ల చట్టాల ప్రతులను గ్రామ, గ్రామాన దగ్ధం చేయాలని అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ రైతాంగా నికి పిలుపునిచ్చారు జూన్ 5కు మరో చారిత్రాత్మక నేపథ్యం కూడా ఉన్నది. 1974 జూన్ 5న అప్పటి కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ప్రజాస్వా మ్య ఉద్యమానికి జయప్రకాష్ నారాయణ్ పిలుపు నిచ్చారని, అలాగే భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ వర్ధంతి కూడా అదే రోజ న్నారు. వారి పోరాట స్ఫూర్తితో మన రాష్ట్రంలో ని అన్ని గ్రామాలలో వ్యవసా య నల్ల చట్టాల ప్రతులను దగ్ధం చేసేందుకు సన్నద్ధం కావాలన్నా రు. అన్ని ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి మోడీ ప్రభుత్వానికి నిరసన తెలపాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దుకు ఉద్యమిం చాలని రావుల వెంకయ్య, పి.రామచంద్రయ్య, కె.వి.వి.ప్రసాద్‌లు పిలుపు నిచ్చారు.

## జిల్లాలో 44,568 మందికి ఏప్రిల్ ఫస్టు తరువాత హెూం ఐసోలేషన్ కిట్లు పంపిణీ..



విజయవాడ నేటి పత్రిక ప్రజా వార్త : జిల్లాలో కోవిడ్ నియంత్రణ పట్ల ప్రజలను చైతన్యంవతం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో మరో సారి కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేస్తున్నట్లు కలెక్టరు ఏఎండి ఇంతియాజ్ తెలిపారు.
సోమవారం రాత్రి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధిత్యనాథ్ దాస్ ఇతర ఉన్నతాధికారులు నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు ఇంతియాజ్ జిల్లా కు సంబందించిన కోవిడ్ సమాచారాన్ని వివరిస్తూ జిల్లాలో కరోనా కట్టిడికి నిర్ధిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. కరోనా కట్టడిలో ప్రజలను భాగస్వామ్యలను చేసేందుకు కర్ఫ్యూ అమలను కట్టుదిట్టం చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలీసు అధికారులతో కలసి క్షేత్రస్థాయి సమన్వయంతో షాపు యజమానులు వివిధ అసోసియేషన్ ప్రతినిధులతో పలు మార్లు చర్చలు జరిపామన్నారు. ప్రజలకు స్వచ్ఛంధ బాగస్వామ్యమున్నపుడే కరోనాని అరికట్టగలమనే లక్ష్యంతో ప్రజలను స్వచ్ఛంద సమస్థలను బాగసామ్యులు చేస్తున్నామన్నామని వివరించారు. జిల్లాలో కోవిడ్ కేసుల నమోదులో సానుకూల తగ్గుదల కనిపిస్తుందని కలెక్టరు పేర్కొన్నారు. జిల్లాలో 79 ఆస్పత్రుల్లో 4883 బెడ్స్ అందుబాటులో ఉండగా 3310 మంది చికిత్స పొందుతున్నారన్నారు. ఇందులో ఐసీ బెడ్స్ 639 ,ఆక్సిజన్ బెడ్స్2137, సాదారణ బెడ్స్ 1778 ఉన్నాయన్నారు.
జిల్లాలో వ్యాక్సినేషన్ ను వేగవంతం చేసామని ఇప్పటి వరకు జిల్లాలో 9,20,756 వ్యాక్సిన్ డోసులను ప్రజలకందించామన్నారు. ఫ్రంట్ లైన్ వర్కర్లు, హెల్త్ వర్కర్లుతో పాటుగా సాధారణ ప్రజలకు 5,32,735 డోస్ వ్యాక్సిన్ అందించగా వీరిలో రెండవ డోస్ పొందిన వారు 1,79,280 మంది ఉన్నారు. ఏప్రిల్ నుంచి హెూం ఐసోలేషన్ కిట్లు అందించే దిశగా కోవిడ్ లక్షణాలు ఉన్న 44568 మందిని గుర్తించి మెడికల్ కిట్లు పంపిణీ చేశామన్నారు. పదవ ఫీవర్ ఇంటింటి సర్వేలో భాగంగా 12,51,337 (83.44శాతం) కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 16,03,363 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించాగా పోజిటివ్ రేటు 5.49 శాతం నమోదయ్యిందన్నారు. నమోదైన పాజిటివ్ కేసుల్లో మరణించిన వారి సంఖ్య 1.08శాతంగా ఉందని కలెక్టరు తెలిపారు. జూమ్ కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టరు(అభివృద్ధి) యల్.శివశంకర్, పలువురు వైద్య అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 16 మెడికల్ కళాశాలల శంఖుస్థాపనతో మహాయజ్ఞాన్ని చేపట్టిన సీఎం జగన్మోహనరెడ్డి



మచిలీపట్నం,నేటి పత్రిక ప్రజా వార్త :: రాష్ట్రంలో 16 మెడికల్ కళాశాలల శంఖుస్థాపనతో సీఎం జగన్మోహనరెడ్డి మహాయజ్ఞాన్ని చేపట్టారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు . మచిలీపట్నంలో రూ. 550 కోట్లతో 150 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న బందరు మైస్సార్ జగనన్న మెడికల్ కళాశాల శంఖుస్థాపన కార్యక్రమాన్ని సోమవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో సీఎం జగన్మోహనరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఆంధ్రప్రదేశ్ లో కేవలం 13 మెడికల్ కళాశాలలను మాత్రమే ప్రభుత్వం నిర్వహిస్తూ వస్తోందన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్ళలో విద్య , ఆరోగ్య రంగంపై అత్యంత శ్రద్ధ చూపారన్నారు. ఆయా రంగాల్లో మౌలిక వసతులను కల్పించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్మిస్తే ప్రతి ఏటా దాదాపు 3 వేల మంది పేద విద్యార్థులకు మెడిసిన్ చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో పిల్లలను చదివించగలిగితే వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. 2023 నాటికి 16 మెడికల్ కళాశాలలను పూర్తిచేయాలనే లక్ష్యంతో సీఎం జగన్ ఉన్నారని, ఇప్పటికే రెండు మెడికల్ కళాశాలల్లో పనులు ప్రారంభమయ్యాయన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్దఎత్తున మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం, నాడు –నేడులో ఆసుపత్రులను అభివృద్ధి చేయడం, విద్యారంగంలో అమ్మ ఒడి, పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ లో చేపట్టడం జరిగిందన్నారు. విద్య, వైద్య రంగాలను రెండు కళ్ళుగా భావించి వాటిని ముందుకు తీసుకువెళ్తున్న సీఎం జగన్మోహనరెడ్డి పట్టుదలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రంలో విద్య, ఆరోగ్య రంగాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. కరోనా విపత్తు కారణంగా ఇంటికి పరిమితమైన చంద్రబాబుకు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు ఎప్పుడూ రఘురామకృష్ణంరాజు కాళ్ళపై కొట్టారని, ధూళిపాళ్ళను అరెస్ట్ చేశారని, అచ్చెన్నాయుడును ఈడ్చుకుంటూ తీసుకెళ్ళారని, అక్రమంగా కట్టిన తన ఇంటికి కూల్చివేశారని, మాజీ శాసనసభ్యుడు దోచుకున్న స్థలాలను వెనక్కి లాక్కున్నారని ఇటువంటి వాటి గురించి మాత్రమే మాట్లాడుతున్నాడన్నారు. రాష్ట్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ప్రజల కోసం ఏ ఏ కార్యక్రమాలు చేస్తున్నారు వంటి విషయాలు చంద్రబాబుకు పట్టడం లేదన్నారుసీఎం జగన్ దెబ్బకు చంద్రబాబుకు పూర్తిగా మైండ్ చెడిపోయి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నాడన్నారు. చంద్రబాబును రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని మంత్రి కొడాలి నాని అన్నారు. కాగా మచిలీపట్నం మెడికల్ కళాశాల వర్చువల్ విధానం శంఖుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పేర్ని వెంకట్రామయ్య (నాని), కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), వెలంపల్లి శ్రీనివాసరావు , బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ మల్లాది విష్ణు, ఎమ్మెల్యేలు జోగి రమేష్, కొలుసు పార్థసారథి, కొక్కిలిగడ్డ రక్షణనిధి, సింహాద్రి రమేష్ బాబు, కైలే అనిల్ కుమార్, ఎం జగన్మోహనరావు, దూలం నాగేశ్వరరావు, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్, ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే మాధవీలత, బందరు ఆర్డీవో ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## కరోనా విపత్కర సమయంలో యన్ఆర్ఐ ల సహకారం మరువులేం..




విజయవాడ., నేటి పత్రిక ప్రజా వార్త :రెడ్‌క్రాస్ ద్వారా రాష్ట్రానికి 1000 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్ ఇచ్చి ఉదారతను చాటారు
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏపి లోని 13 జిల్లాలకు పంపిణి.. ముఖ్యకార్యదర్శి యంటి. కృష్ణబాబు..
రాష్ట్రప్రభుత్వం కరోనాకట్టడికి చేపడుతున్న చర్యలకు తోడుగా ప్రవాసాంధ్రులు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్, ఇతర మౌలిక అవసరాలకు చేయూతను అందించడం వలన రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం సాధ్యమౌతుందని రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర కోవిడ్ నోడల్ ఆఫీసర్ యంటి. కృష్ణబాబు తెలిపారు.
సోమవారం విజయవాడ గాంధినగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏ.పి. విభాగం రాష్ట్ర కార్యాలయంలో నాటా ప్రతినిధులు తొలివిడతగా 85 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను కృష్ణబాబు రెడ్‌క్రాస్ జిల్లా శాఖల ప్రతినిధులకు అందజేశారు.
ఈసందర్భంగా ముఖ్యకార్యదర్శి యంటి. కృష్ణబాబు మాట్లాడుతూ కరోనా సెకండ్ వేవ్ వలన కోవిడ్ బారినపడినవారికి అత్యవసర వైద్యసేవలు మరింతంగా అందించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన ఆక్సిజన్ కొరతను అధిగమించేందుకు 1000 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను దిగుమతి చేసుకోవడం జరిగిందని, రాష్ట్రంతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా విమానాల ద్వారా ఆక్సిజన్ తీసుకువచ్చేందుకు ఖాళీ వాహనాలను పంపామన్నారు. ఈఆక్సిజన్ సమయంలో అమెరికా, సింగపూర్, మలేషియా దేశాలలో ఉన్న ప్రవాసాంధ్రులు స్పందించి 1000 ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రతీ ఒక్కరూ, కార్పోరేట్ సంస్థలూ, స్వచ్ఛంధసంస్థలు కూడా ఈవిపత్కర సమయంలో సేవాభావాన్ని చాటి మరింత మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. కోవిడ్ మార్గదర్శకాలను ప్రతీఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, భౌతికదూరం పాటించడంతోపాటు మాస్కులను, శానిటైజర్లను వినియోగించుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వ్యాక్సినేషన్‌పై ప్రజల్లోకి చైతన్యవంతమైన కార్యక్రమాలను తీసుకెళ్లి అవగాహన పెంచాలని కృష్ణబాబు కోరారు.
లక్షకు పైగా కరోనా కిట్‌లను అందించాం.. ఃః– డా. ఏ. శ్రీధర్‌రెడ్డి
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు డా. ఏ. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుల సేవలు, వితరణలకు ఏవీ సాటిరావన్నారు. కోవిడ్ సెకండ్‌వేవ్ మహమ్మారి సమయంలో ఆక్సిజన్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సకాలంలో ఆక్సిజన్ అందించడం ద్వారా ఎందరి ప్రాణాలో కాపాడడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరోనాకట్టడికి, బాధితులను ఆదుకోవడానికి కార్యాచరణ రూపొందించి అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వానికి తోడుగా రెడ్ క్రాస్ సొసైటీ వారు కూడా తమ వంతు చేయూతను అందిస్తున్నామన్నారు. 1863 లో ఏర్పడిన రెడ్‌క్రాస్ సొసైటీ 192 దేశాలలో పేదలకు, అన్నార్తులకు, ప్రకృతి విపత్తు సమయంలోనూ సహాయకారిగా నిలవడంతోపాటు మందుల పంపిణి, ఆహారం, బట్టలు,




వంటసామాగ్రి అందజేత, వసతి వంటి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. కరోనా మొదటివిడతలో ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రజలకు తెలపడం, రహదారులపై నడిచివెళ్లేవారికి ఆహారం, వసతి, రవాణా, అత్యవసర మందులు అందించామన్నారు. కోవిడ్ సమయంలో ఇప్పటివరకూ సుమారు లక్ష మెడికల్ కిట్‌లను అందించామని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. 33 వేల బెడ్‌లను కూడా వివిధ ఆసుపత్రులకు అందించామన్నారు. వేలాది ఆక్సిజన్ బెడ్‌లు, ఐసియు బెడ్‌లను కూడా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు విరాళంగా అందించామన్నారు. ఇప్పుడు నాటావారు అందించిన 85 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేషన్లను 13 జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీల ద్వారా ఆయా జిల్లాల ఆసుపత్రులకు అందిస్తున్నామన్నారు. అమెరికా, సింగపూర్, మలేషియా, తదితర దేశాలలోని ప్రవాసాంధ్రులు 1000 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను ఇవ్వడానికి ముందుకు రావడం జరిగిందని, రాబోయే నాలుగైదు రోజుల్లో అవిరాష్ట్రానికి చేరుకుంటాయన్నారు. రాష్ట్రంలోని 18 బ్లడ్ బ్యాంక్‌ల ద్వారా కోట్లాదిమంది విలువైన ప్రాణాలను కాపాడడానికి రక్తదాన శిబిరాలను నిర్వహించామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే లక్షకుపైగా కరోనా మెడికల్ కిట్‌లు అందించడంతోపాటు, మాస్కులు, శానిటైజర్లు, పల్స్ ఆక్సీమీటర్లను కూడా పెద్ద ఎత్తున పంపిణి చేసి ప్రజలకు మనోధైర్యాన్ని నింపామన్నారు.
ఈసమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి ఏ.కె. ఫరిడా, కృష్ణాజిల్లా ఐఆర్‌యస్ అధ్యక్షులు డా. జి. సమరం, కార్యదర్శి డా. ఇళ్ల రవి, 13 జిల్లాల ఐఆర్‌యస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్గం ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా నిత్యావసరాలు పంపిణీ

విజయవాడ , నేటి పత్రిక ప్రజా వార్త :'మార్గం ఫౌండేషన్ ట్రస్ట్' ద్వారా కరోనా బాధితులకు ఆహార పంపిణీ తో పాటు నిరాశ్రయులకు నిత్యావసరాలు పంపిణీ కార్యక్రమాలు చేస్తున్నామని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ అన్నపూర్ణ తెలిపారు. సోమవారం మొగల్రాజపురంలోని మార్గం ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈవెంట్ ఇండస్ట్రీ వారికి సుమారు 50 కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ





2013లో ప్రారంభమైన మార్గం ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా రోడ్డు ప్రమాదాల కార్యక్రమంపై, రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులకు వాళ్ళ భవిష్యత్ కోసం అనేక కార్యక్రమాలు చేశామన్నారు. కరోనా కారణంగా ఎంతోమంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవడం కోసం మార్గం ఫౌండేషన్ ద్వారా తమ వంతు తాము కృషిచేస్తున్నామన్నారు.కరోనా సమయంలో ఎవరైనా ఇబ్బందులకు గురి అయితే తమ సంస్థను సంప్రదించవచ్చని కరోనా వచ్చిన వారికి ఆహార సదుపాయాలతో పాటు నిత్యావసరాలు కూడా పంపిణీ చేస్తామని తెలియజేశారు. కరోనా మొదటి వేవ్ లో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, తమకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతి రోజు ఎనిమిది వేలకు తగ్గకుండా కొవిడ్ టెస్ట్‌లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్



ఏలూరు నేటి పత్రిక ప్రజా వార్త : జిల్లాలో ప్రతి రోజు ఎనిమిది వేలకు తగ్గకుండా కొవిడ్ టెస్ట్‌లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు.

స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం జిల్లా కలెక్టర్ కొవిడ్ అంశాలపై వీడియోకాన్ఫరెన్సుద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు, నర్సాపురం డివిజన్లలో 1,500 చొప్పున, కొవ్వూరు డివిజన్‌లో 1,200, జంగారెడ్డి డివిజన్‌లో 1,000, కుకునూరు డివిజన్‌లో 400 మొత్తం 5,600 విఆర్‌డిఎల్ శాంపిల్స్ కలెక్షన్ జరగాలని తెలిపారు. ఇవి కాకుండా అదనంగా ఫీవర్ సర్వే, అన్ని శాఖల ఉద్యోగులకు ర్యాపిడ్ యాక్షన్ కిట్స్ ద్వారా కొవిడ్ టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం పాజిటివిటీ తగ్గిందని అందరు భావిస్తున్నారని ఇది వాస్తంగాలేదని రెండవ వేవ్‌లో 21 వేల కేసులు అత్యదికం కాగా, మొదటి వేవ్‌లో 13 వేలు పైచిలుకు కేసులు అత్యదికం అన్నది గ్రహించాలన్నారు. అంటే ప్రస్తుతం మొదటి వేవ్ అత్యదికానికి చేరుకున్నాం అని వివరించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పరిస్థితులు ఎలా అయినా మారొచ్చని హెచ్చరించారు. ఆర్డీవోలు ఆయా డివిజన్ పరిదిలోని అన్ని శాఖలతో సమావేశాలు ఏర్పాటుచేసి 45 ఏళ్ళు పైబడి ఎంతమంది ఇంకా మొదటి డోసు వేసుకోలేదు, రెండవ డొసుకు ఎంత మంది సిద్దంగా వున్నారు అనే డేటాను సేకరించాలన్నారు. ఉద్యోగులకు నూరుశాతం మొదటి డోసు వ్యాక్సినేషన్ పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 30 వేల మంది ఉద్యోగులు వున్నారని ఉద్యోగులందరికి ర్యాపిడ్ టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. కార్యాలయాల్లో హోమ్ ఐసోలేషన్ కిట్స్ కూడా అందుబాటులో వుంచాలన్నారు. ఉద్యోగులు ఆరోగ్యవంతులుగా వుంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వారీగా 45 ఏళ్ళు పైబడి, 60 ఏళ్ళు పైబడి ఇంకా మొదటి డోసు వేయించుకోనివారు, రెండవ డోసు వేయించుకోవాల్సినవారి వివరాలను పక్కాగా సిద్దంగా వుంచుకోవాలన్నారు. మొదటి డోసు వేయించుకోనివారికి సమాచారం ఇచ్చి వ్యాక్సినేషన్ పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్సులో ఏలూరు నుండి జిల్లా జాయింట్ కలెక్టర్లు కె.వెంకట రమణారెడ్డి, హిమాన్షు శుక్లా, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ వి.డేవిడ్‌రాజు, డిసిహెచ్ఎస్ డా.ఎ.వి.ఆర్ మోహన్, డిఎం&హెచ్ఓ శ్రీమతి కె.ఎం.సునంద, డిపిఓ కె.రమేష్ బాబు, డిఎఫ్ఓ ఆర్.యశోదా భాయ్, డిటిసి సిరి ఆనంద్, డిఎస్ఓ సుబ్బరాజు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి నాగేశ్వరరావు, డ్రగ్‌కంట్రోల్ శాఖ ఎ.డి ఎస్.విజయ్ కుమార్, 108 కో-ఆర్డినేటర్ కె.గణేష్, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.ఆండ్రూస్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పి.ఎస్.నాయుడు, డిఇఓ సివి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుధ్య పనులు పరిశీలించిన

## నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్.



విజయవాడ:, నేటి పత్రిక ప్రజా వార్త :నగరంలో ప్రతి రోజూ బ్లీచింగ్, సున్నం మిక్సింగ్ మరియు సోడియం హైపోక్లోరైడ్‌ను పిచికారి పనులు జరుగుతున్నాయని, రాబోవు వర్షాకాలంలో డ్రెయిన్స్ నందు మురుగునీటి పారుదలకు ఇబ్బంది కలుగకుండా డిసిల్టింగ్ పనులు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో సందర్శించి, సిబ్బంది పనితీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించి సిబ్బందికి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రజలతో మాట్లాడుతూ కరోనా సెకండ్ వేవ్ దృష్ట్యా అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని సూచించారు.

నగర పర్యటనలో భాగంగా కమిషనర్ యం.జి.రోడ్, జాతీయ రహదారి, రామవరప్పాడు రింగ్ సెంటర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ మరియు డ్రెయిన్ నందు మురుగునీటి పారుదల విధానము పర్యవేక్షించారు. రామవరప్పాడు రింగ్ ప్రాంతములో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి పారిశుధ్య సిబ్బంది విధులకు హాజరు అగుచున్నది, లేనిది అడిగితెలుసుకొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది తప్పని సరిగా గ్లౌజ్లు, మాస్క్ వినియోగించేలా చూడాలన్నారు. నివాసాల నుండి చెత్త సేకరణ విధానము అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం ఏలూరు రోడ్, బి.ఆర్.టి.ఎస్ రోడ్, సింగ్ నగర్, దాబా కోట్ల సెంటర్, కండ్రిక ప్రాంతాలలో పర్యటించి ఆంధ్ర ప్రభ కాలనీ సాయిబాబా గుడి ప్రాంతములో నూతనంగా నిర్మించిన కల్వర్ట్ వద్ద జరుగుతున్న డిసిల్టింగ్ పనులు పరిశీలించారు. నగరంలోని మేజర్, అవుట్ ఫాల్ మరియు సైడ్ డ్రెయిన్స్ నందు డిసిల్టింగ్ పనులు చేపటాలన్నారు.

పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డా.రామకోటీశ్వరరావు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది ఉన్నారు.

# అక్కా చెల్లెమ్మలకు ఆర్ధిక భరోసా.. వై.ఎస్. ఆర్. ఆసరా



నూజివీడు,నేటి పత్రిక ప్రజా వార్త : ప్రతీ పేద మహిళను ఆర్ధిక శక్తిగా తీర్చిదిద్దెందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మహిళల పేరు మీదే మంజూరు చేస్తున్నారు. అమ్మఒడి, జగనన్న విద్య దీవెన, వసతి దీవెన, ఇళ్ల స్థలాల పంపిణి, వై.ఎస్.అర్ ఆసరా వంటి నవరత్నాలు కార్యక్రమా ల లో మహిళలను లబ్ధిదారులుగా గుర్తించి అమలు చేస్తున్నది.

వై.ఎస్.ఆర్ . ఆసరా కార్యక్రమం రాష్ట్ర మహిళాభ్యుదయం లో మైలురాయిగా నిలుస్తోంది. వై.ఎస్.ఆర్ . ఆసరా కార్యక్రమం రుణాల మాఫీ కార్యక్రమంగానే కాక మహిళలను ఆర్ధిక స్వతంత్రులుగా తీర్చిదిద్దెందుకు ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతీ మహిళా తనకు అందిన రుణ మాఫీ సొమ్ముతో ఉపాధి పథకాలు నెలకొల్పుకునేలా ప్రోత్సహిస్తున్నాము. అంతే కాక వారికీ వ్యాపారంలో మెళకువలు, సాంకేతిక పరిజ్ఞానంలో సహకారం, వారు ఉత్పత్తి చేసిన వాటికీ మార్కెటింగ్ సౌకర్యాలు, తదితర అంశాలలో సహకారం అందించి ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా మహిళలకు తోడ్పాటు అందించేందుకు అంతర్జాతీయ సంస్థల సహకారాన్ని ప్రభుత్వం తీసుకుంటున్నది. ఎందరో ద్వాక్రా మహిళలు వై.ఎస్.ఆర్. ఆసరా పథకం ద్వారా ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడి తమ కుటుంబాలలో సంతోషాల దీపాలను వెలిగించుకున్నారు. వై.ఎస్. ఆర్. ఆసరా కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించిన దంతాల జయమ్మ విజయానందం ఆమె మాటల్లోనే తెలుసు కుందాం .నూజివీడు మండలం పాతరావిచెర్ల గ్రామానికి చెందిన చైతన్య స్వయం సహాయ సంఘంనకు వై.ఎస్.ఆర్. ఆసరా పథకంలో గ్రూపునకు 6 లక్షల 30 వేల 910 రూపాయలు రుణ మాఫీ ఐంది. మొదటి విడత రుణమాఫీ గా లక్షా 55 వేల 727 రూపాయలు అందాయి. గ్రూప్ లోని సభ్యురాలు దంతుల జయమ్మ తనకు వచ్చిన మొదటి విడత వై.ఎస్.ఆర్. ఆసరా సొమ్ముతో, అంతకు ముందు సంఘ సభ్యురాలిగా బ్యాంకు నుండి పొందిన 50 వేల రూపాయల రుణంతో పిండి మిల్లు మరియు కారం మిల్లు యూనిట్ ను స్థాపించుకుని ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తోంది. ప్రస్తుతం తన కుటుంబ ఆర్ధిక పరిస్థితి ఎంతో మెరుగుపడిందని ఎంతో ఆనందంతో చెబుతోంది. తమ వ్యాపారం అభివృద్ధి చెందుతున్నదన్నారు. తన పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసం అందించేందుకు వీలుగు కలుగుతోందని, తమ జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయ న్నారు. వ్యాపారం లో వచ్చే ఆదాయంతో బ్యాంకు రుణాన్ని సక్రమంగా కట్టివేస్తున్నానన్నారు. తమలో ధైర్యాన్ని నింపి, తమ కుటుంబం, తన పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని దంతుల జయమ్మ భవిష్యత్తుపై ధీమాతో తన ఆనందాన్ని తెలియజేసింది.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వాల పనితీరుకు ఇటువంటి ఆడపడుచులు సాధించిన ఆర్థిక విజయాలే నిలువుటద్దంగా నిలుస్తాయి.

# రాష్ట్రంలో 75 ఏళ్ళ చరిత్రను తిరగరాసిన సీఎం జగన్మోహనరెడ్డి రెండేళ్ళ పాలన



తాడేపల్లి, నేటి పత్రిక ప్రజా వార్త :: రాష్ట్రంలో 75 ఏళ్ళ చరిత్రను సీఎం జగన్మోహనరెడ్డి తన రెండేళ్ళ పాలనతో తిరగరాశారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్మోహనరెడ్డికి 2014 లోనే అధికారాన్ని అప్పజెప్పి ఉంటే బాగుండేదని రెండేళ్ళ పాలన చూసిన తర్వాత ప్రజలు కోరుకుంటున్నారని, చంద్రబాబుకు అధికారాన్ని ఇచ్చి తప్పు చేశామని భావిస్తున్నారన్నారు. ఐదేళ్ళ పాటు చంద్రబాబుకు అధికారాన్ని అప్పచెప్పితే రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చారన్నారు. రాజధాని పేరుతో అధికారాన్ని తన మనుషులు, వ్యవస్థలకు దోచి పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన బీసీలు, చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కూడా జగన్ పాలన చూసిన తర్వాత చంద్రబాబుకు ఎందుకు అధికారాన్ని ఇచ్చి తప్పు చేశామని బాధపడుతున్నారన్నారు. గత రెండేళ్ళలో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించడంతో పాటు రూ. 1.30 లక్షల కోట్ల రాష్ట్ర సంపదను బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేదలు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అనేక కుటుంబాలకు సీఎం జగన్మోహనరెడ్డి అందజేశారన్నారు. గతంలో ఎన్నడూ ఇటువంటి కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రులను రాష్ట్ర ప్రజలు చూడలేదన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. కరోనా రోగులకు ఆరోగ్యశ్రీని వర్తింపజేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. కరోనా కారణంగా తల్లిదండ్రులు చనిపోయి పిల్లలు అనాథలైతే ఆ పిల్లలకు రూ.10 లక్షల డిపాజిట్ ను అందించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కరోనాతో చనిపోయిన తల్లిదండ్రుల పిల్లలకు రూ. 10 లక్షల ఆర్థికసాయం ఇవ్వడానికి ముందుకు వచ్చిందంటే సీఎం జగన్మోహనరెడ్డి దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా ఉన్నారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. రాష్ట్రంలో 75 ఏళ్ళ చరిత్ర ఒక ఎత్తైతే సీఎం జగన్మోహనరెడ్డి రెండేళ్ళ పాలన ఇంకో ఎత్తని అన్నారు. 75 ఏళ్ళలో రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా ఎంతో మంది పనిచేశారని, వారంతా కేవలం 13 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసే సీఎం జగన్మోహనరెడ్డి రెండేళ్ళ పాలనలో రూ.7,500 కోట్ల 16 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వీటి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, ఈ నెల 31 వ తేదీన శంఖుస్థాపన కార్యక్రమాన్ని కూడా చేస్తున్నారన్నారు. వైద్యం, ఆరోగ్యం విషయంలో సీఎం జగన్మోహనరెడ్డి తీసుకుంటున్న చర్యలన్నీ రాష్ట్ర ప్రజలకు కళ్ళకు కట్టినట్టు కన్పిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 108, 104 అంబులెన్సు ప్రతి గ్రామానికి వెళ్ళి దీర్ఘకాలిక జబ్బులకు ప్రతి నెలా ఉచితంగా మందులివ్వడం జరుగుతోందని, ఆపదలో ఉ న్న వ్యక్తులు ఫోన్ చేస్తే 15 నిమిషాల్లో వెళ్ళి ఆసుపత్రుల్లో చేరుస్తున్నాయన్నారు. మహానుభావుడు వైఎస్సార్ స్ఫూర్తితో పేదలకు వైద్యం అందించాలన్న తపనతో సీఎం జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# కృష్ణా జిల్లా మత్స్యశాఖ రెండేళ్ళ ప్రగతి



విజయవాడ,నేటి పత్రిక ప్రజా వార్త : దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మత్స్యఉత్పత్తుల్లో ప్రథమ స్థానంలో ఉంది. 202021 సంవత్సరంలో 13,83,110 టన్నులు మత్స్య ఉత్పత్తులు కృష్ణా జిల్లా నుండి ఎగుమతి అయ్యి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో మత్స్యకారులకు పడుతున్న కష్టనష్టాలను దగ్గరగా చూచి వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో నవరత్నాలను అమలు చేస్తూ ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చారు. కృష్ణా జిల్లాలో 111 కిలోమీటర్ల తీర ప్రాంతము ఉంది. సుమారు 1,12,977 మంది మత్స్యకారులు చేపల వృత్తినే జీవనాధరాముగా సాగుతున్నారు.

వై.ఎస్ ఆర్ మత్స్యకార భరోసా :

సముద్రం పై చేపల వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం రూ.4 వేలు మాత్రమే భృతిని అందించగా నేటి ప్రభుత్వం వైఎస్ఆర్ మత్స్యకార భరోసాగా రూ .10 వేలకు పెంచి అందిస్తుంది. జిల్లాలో ఈ పథకం క్రింద 201920 సంవత్సరంలో 1,02,332 మంది లబ్దిదారులకు, రూ.102.33 కోట్లు, 2020 2021సం.రంలో 1,09,237 మంది కి రూ . 109.23 కోట్లు, 20212022 సం.రంలో 1,19,875 కుటుంబాలకు రూ.119.875 కోట్లను నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసి ఆదుకుంది.

చేపల వేట చేయు మత్స్యకారుల నావలకు ముందస్తు సబ్సిడీ పై ఆయిల సరఫరా :

గతంలో లీటర్ డీజిల్ పై రూ.6.03 పై ఉన్న సబ్సిడీని ఈ ప్రభుత్వం రూ.9 / లకు పెంచి జిల్లాలో రిజిస్టర్ కాబడిన 2231 మెక నైజ్డ్ మోటా రైజ్ నాన్ మోటా రైజ్డ్ బోట్లకు రాయితీని అందించడం జరుగుతుంది.

వైఎస్ భరోసా ఎక్స్ గ్రేషియా పెంపు :

సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే ఇప్పటివరకు వారి కుటుంబానికి ఇస్తున్న రూ.5 లక్షల పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచటం జరిగింది. జిల్లాలో చేపల వేటనే జీవన వృత్తిగా చేసుకుని జీవిస్తున్న 1,12,977 మత్స్యకార కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. 202021సం.రంలో ఈ పథకం కింద ప్రమాద వశాత్తు మరణించిన 8 మంది మత్స్యకార కుటుంబాలకు శాఖా పరంగా రూ. 5 లక్షలు, వైఎస్ఆర్ బీమా నుండి మరో రూ. 5 లక్షలు చెల్లించడం జరిగింది.

ఆక్వా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు :

రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీలు యూనిట్ ధరను రూ 1.50.కే సరఫరా చేస్తున్నందున జిల్లాలోని 53,550 మంది ఆక్వా రైతులకు ఏడాదికి రూ.720 కోట్ల రాయితీ ప్రయోజనం చేకూరింది. కోవిడ్ 19 విపత్కర పరిస్థితుల్లో కర్ప్యూవలన ఆక్వా రైతుల సాగుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను విడుదల చేసి ఆక్వా సాగుకు భరోసా కల్పించింది.

ఆక్వా రైతుల కోసం తీసుకున్న సంస్థాగత సహాయ చర్యలు :

ఆక్వా రంగాన్ని క్షేత్రస్థాయిలో ఆర్బీకేల ద్వారా ఆక్వారైతులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలపై శిక్షణ తో పాటు నాణ్యమైన ఫీడ్ , సీడ్ ను సరఫరా చేయండ జరుతుంది. ఆక్వా ఉత్పత్తులను సరైన గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఈ ఫిష్ విదానాన్ని అమలు చేస్తుంది.

ఆక్వా వైయస్ఆర్ మత్స్య సాగుబడి :

రాష్ట్రంలో 9 తీరప్రాంత జిల్లాల్లో 35 ఆక్వాలాబ్స్ స్థాపించడానికి రూ.50.30 కోట్లు కేటాయించగా, జిల్లాలో కైకలూరు, గుడివాడ, అవనిగడ్డ, మచిలీపట్నం, కంకిపాడు ప్రాంతాల్లో నిర్మించనున్నారు. ఈ ల్యాబ్ లు ద్వారా చేపలు, రొయ్యల సీడ్ మరియు ఫీడ్ నాణ్యత పరీక్షలు పర్యవేక్షణ జరుగుతోంది. దీంతో పాటు ఆక్వా రైతులకు సాంకేతిక పరమైన పలు సూచనలు సలహాలు అందించేందుకు సమీకృత కాల్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

చేపల హార్బర్ల నిర్మాణం :

974 కిలోమీటర్ల తీర ప్రాంతం కలిగిన ఆంధ్ర ప్రదేశ్ లో సముద్రంలోని లోతు జలాల్లోఉన్న అపార మత్స్య సంపదను తెచ్చుకుని నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని గత ప్రభుత్వం కల్పించలేదు. తత్ఫలితంగా మత్స్యకారులకు తగిన తగిన ఆదాయం లేక ఇతర రాష్ట్రాల్లో ఫిషింగ్ బోట్ల పై పనిచేసేందుకు వలసలు వెళుతున్నారు. మత్స్యకారుల స్థితి గతులను గుర్తించి మూడు అనుకూలమైన ప్రదేశాలలో రూ. 8 వేల కోట్ల తో ప్రపంచ స్థాయిలో వసలు ఉండే విధంగా సమీకృత చేపల రేవులు ఫిషింగ్ హార్బర్ లను మూడేళ్లలో నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సాగరమాల పేజ్ 2 కింద రూ. 348 కోట్లతో మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి.

# రెండేళ్ళ పాలన పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు



తాడేపల్లి, నేటి పత్రిక ప్రజా వార్త : వాజ్ పేయ్ ప్రధానిగా ఉండగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడానికి ముందుకు వస్తే దుర్మార్గుడు, అడ్డగాడిద చంద్రబాబు అడ్డుపడ్డాడని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. చంద్రబాబు జూమ్ యాప్ పెట్టుకుని మహానాడు పేరుతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. మహానుభావుడు ఎన్టీఆర్ పుట్టినరోజును గత 25 ఏళ్ళుగా చూస్తూనే ఉన్నానని చెప్పారు. ప్రతి మహానాడులోనూ ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని మొదటగా తీర్మానం చేస్తూనే ఉన్నారని అన్నారు. గతంలో ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వాలు సిద్ధమైతే ఆపిన గాడిద చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని లక్ష్మీపార్వతి, ఎన్టీఆర్ పిల్లలు, ఎన్టీఆర్ అభిమానులు నేటికీ కోరుతూనే ఉన్నారని, టీడీపీ కూడా దొంగ తీర్మానాలు చేస్తూనే ఉందన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇస్తే లక్ష్మీపార్వతి చేతుల మీదుగా దాన్ని అందుకోవాల్సి వస్తుందనే కారణంగా భారతరత్న రాకుండా చంద్రబాబు అడ్డుపడ్డాడన్నారు. అయినా చంద్రబాబుకు సిగ్గు, శరం రాలేదని, ప్రజలేమైనా అనుకుంటారనే ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడన్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజు, చనిపోయిన రోజున ఆయన సమాధి దగ్గరకు వెళ్తుంటారన్నారు. ఎన్టీఆర్ పార్టీని దోచుకున్న దొంగలు, ఆయన పదవిని కొట్టేసిన వెధవలు, లుచ్చాగాళ్ళందరూ ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తామని చెబుతుంటారన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వీరి ముఖంపై ప్రజలు కాండ్రించి ఉమ్మేసినా సిగ్గు, శరం మాత్రం రావడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ ఎన్టీఆర్ కు ద్రోహం చేశారని అన్నారు. అటువంటి ద్రోహులందరూ కలిసి సీఎం జగన్మోహనరెడ్డి పై అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారన్నారు. సీఎం జగన్మోహనరెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించే అనుభవం లేదని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. గుంటనక్క చంద్రబాబుకు తిరిగి అధికారాన్ని అప్పజెప్పాలని ప్రజలు కోరుకుంటున్నట్టుగా పనికిమాలిన, పనిలేని సన్నాసులు పది మంది ఊహల్లో బతుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహనరెడ్డికి రాష్ట్ర ప్రజలతో పాటు దేవుడి ఆశీస్సులు ఉన్నాయన్నారు. జగన్మోహనరెడ్డి ఉన్నంత కాలం ముఖ్యమంత్రిగానే ఉండాలని ప్రజలు దీవించాలన్నారు. పిల్లల చదువులు , ఆరోగ్య సమస్యలు వంటివి ఎదురైతే వాటిని సీఎం జగన్మోహనరెడ్డి మాత్రమే నెరవేర్చగలరని ప్రజలు భావిస్తున్నారన్నారు. దేవుడు, ప్రజల ఆశీస్సులతో మరింత మెరుగైన పాలన అందించే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రజలకు రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా చేతులు జోడించి నమస్కరిస్తున్నారనని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించండి : సబ్ కలెక్టర్ ప్రతిష్ట మంగైన్

నూజివీడు,నేటి పత్రిక ప్రజా వార్త : వివిధ సమస్యలపై పేద ప్రజలు అందించే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ప్రతిష్ట మంగైన్ అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అర్జీల బాక్స్ లో ప్రజల నుండి అందిన ధరకస్థులం పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ముసునూరు మండలం గోపవరం నాకు చెందిన కె. మాణిక్యమ్మ తన దరఖాస్తులో తన స్వంత స్థలం ను పక్క ఇంటివారు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే తమపైకి దాడికి దిగారని, తమకు న్యాయం చేయాలనీ కోరగా, దీనిపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని తహసీల్దార్ను ఆదేశించారు. నూజివీడు కు చెందిన ఒక మహిళా తన భర్త నెరుసు ఏసుబాబు ప్రమాద వశాత్తు మరణించారని, తనకు ఎటువంటి ఆధారం లేనందున ప్రభుత్వం వారి నుండి ఆర్థిక సహాయం అందించవలసిందిగా దరఖాస్తు సమర్పించగా, దరఖాస్తు పరిశీలించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కరోనా వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న కారణంగా స్పందన కార్యక్రమంలో నేరుగా దరఖాస్తులు స్వీకరించడం లేదని, దరఖాస్తులకు కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా అర్జీల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ దరఖాస్తులను అర్జీల బాక్స్ లో వేసినట్లయితే , తగు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని సబ్ కలెక్టర్ ప్రతిష్ట మంగైన్ తెలియజేసారు.

Printed, Published and Owned by KONDURI SRINIVASARAO, Printed at M/s Arunodaya Note Book Manufacturers Pvt. Ltd., D.No:33-5-9, Papaiah Street, Seetharampuram, VIJAYAWADA, Krishna District, Andhra Pradesh and Published from H.No:24-9/1-148, Ramanagar, Ramakoti Maidanam, Bavajipeta 1st Line Cross, VIJAYAWADA 520 003, Krishna District, Andhra Pradesh.
Editor : Konduri Srinivasarao, RNI Title code No : APTEL 16013, Phone No : 9948877444, Email id : konduri9999@gmail.com.